.... నిపుణ పేజీల్లో ....
- రాష్ట్రపతి పార్లమెంట్‌లో అంతర్భాగమనే ప్రకరణ?
- 'రైల్ వీల్ అండ్ యాక్సిల్ ప్లాంట్' ఎక్కడుంది?
- ఆమ్ల వర్షానికి కారణమయ్యే ప్రధాన ఆక్సైడ్‌లు?
- దేశంలో పురాతన నూనె శుద్ధి కర్మాగారం ఏది?
- దేశంలో తొలి ఎరువుల కర్మాగారం ఎక్కడున్నది?



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



- న్యూస్‌క్లిక్ ఆఫీస్ సీజ్.. జర్నలిస్టుల ఇండ్ల తనిఖీ
- ఉత్తరప్రదేశ్‌లో డాక్టర్‌ను కొట్టి చంపిన మూక
- దౌత్య సిబ్బందిని తగ్గించాలని కెనడాకు హెచ్చరిక
- ఆయాకు 80 లక్షల వేతనం.. అమెరికన్ ఆఫర్
- ఢిల్లీలో రెండు సార్లు కంపించిన భూమి

-లోపలి పేజీల్లో..



బుధవారం WEDNESDAY 4.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 +16/12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 120 ‖ వెల (Price) రూ.6.50

షష్ఠి

బుధవారం, సూర్యోదయం: 6-07, సూర్యాస్తమయం: 6-03. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: షష్ఠి తెల్లవారుజామున 5-42 వరకు. నక్షత్రం: రోహిణి సాయంత్రం 6-29 వరకు. వర్జ్యం: ఉదయం 10-21 నుంచి ఉదయం 11-59 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 12-22 నుంచి రాత్రి 2-03 వరకు. రాహుకాలం: పగలు 12-04 నుంచి పగలు 1-34 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-40 నుంచి పగలు 12-28 వరకు. అమృతకాలం: పగలు 3-13 నుంచి సాయంత్రం 4-51 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తెలంగాణ గుండెపై..

## ఒక గుజరాతీ దండయాత్ర

### సర్దార్ పటేల్ స్థాయిని తగ్గించి మాట్లాడిన ప్రధాని



**సర్దార్ పటేల్ దేశ నాయకుడు!**

**సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ గుజరాతీ కాదు! భారత స్వాతంత్ర్య సమర యోధుడు. నెహ్రూకు సరితూగే నాయకుడు.. ముక్కలుగా ఉన్న దేశానికి ఒక రూపునిచ్చిన ఉక్కుమనిషి.**

భారత దేశానికి తొలి ఉపప్రధాని, హోం శాఖ మంత్రి. హైదరాబాద్ స్టేట్ ప్రజల పోరాటానికి స్పందించి, వారి వినతి మేరకు, భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి భారత సైన్యం హైదరాబాద్‌ను విముక్తం చేసింది. సర్దార్ దేశ ఉప ప్రధానిగా నిర్ణయం తీసుకున్నారు తప్ప గుజరాతీగా కాదు. దేశ నాయకుడైన సర్దార్ స్థాయిని గుజరాతీ అంటూ ప్రధాని మోదీ పరిమితం చేయడం విచారకరం.

*మీకు గుర్తుంది కదా..దేశానికి మొత్తం స్వాతంత్ర్యం వచ్చినా హైదరాబాద్‌కు రాలేదు. నిజాం ఇక్కడ పీఠం వేసుకొని కూర్చున్నాడా? లేదా? ఒక్క గుజరాత్ బిడ్డ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ తన పరాక్రమం చూపి, మీకు స్వాతంత్ర్యం ఖరారు చేశాడు. ఇప్పుడు ఇంకో గుజరాత్ బిడ్డ (మోదీ) మీ అభివృద్ధి, వికాసం, ప్రగతి కోసం వచ్చాడు.*

*-నిజామాబాద్ సభలో ప్రధాని మోదీ*

**అత్యున్నత స్థితి! అంగుష్ఠ బుద్ధి! తెలంగాణపై మోదీ ప్రేలాపన!**

తెలంగాణ రాష్ట్ర పుట్టుకను పదే పదే అవమానిస్తున్న మోదీ.. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటాన్ని ఇవాళ నిజామాబాద్‌లో అవమానించారు. అంతేకాదు, స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ స్థాయిని తగ్గించేలా మాట్లాడారు. ఒక గుజరాతీ వల్లనే తెలంగాణకు స్వాతంత్ర్యం దక్కిందట. ఇపుడు ఇంకొకరు మళ్లీ తెలంగాణను విముక్తి చేస్తారట.


*భారత స్వాతంత్ర్య సంగ్రామ యోధుడిని, జాతి నేతను గుజరాతీ నాయకుడని పిలవడం ద్వారా ఉక్కుమనిషిని అవమానిస్తారా?*

ఎవరో దయతలిస్తే హైదరాబాద్ స్టేట్‌కు స్వాతంత్ర్యం వచ్చిందా? ఇది ఎవరో వేసిన భిక్షా? అది ప్రజల కోరిక మేరకు భారత సైన్యం అండతో భారత ప్రభుత్వం సాధించిన ఘనత. అంతకు ముందే ఇక్కడ ఉద్యమాలు జరగలేదా? ప్రజలు ప్రాణాలొడ్డి సాయుధ పోరాటం చేయలేదా? పౌరుషానికి ప్రతిరూపమైన ఈ గడ్డ విమోచనం ఎవరి దయ కాదు. బిచ్చం కాదు. బందూకులు పట్టి నిరంకుశ సైన్యాన్ని ఉరికించిన నేల ఇది. ఆడ బిడ్డలు కొంగు బిగించి, ఉన్మాదుల విచ్చుకత్తుల కోలాటంలోనూ జాతీయజెండాను ఎగరేసి సగర్వంగా తల ఎగరేసిన నేల ఇది. ఇది ప్రజలు సాధించుకున్నది. దిక్కుమాలిన రాజకీయం కోసం ప్రాణాలర్పించిన ప్రజలను, రైతాంగ సాయుధ పోరాట వీరులను, వారి త్యాగాలను అవమానిస్తారా? నాలుగు ఓట్ల కోసం చరిత్రను అవహేళన చేస్తారా?

*ఆంధ్రా పాలకులూ ఇదే అహంకారం ప్రదర్శించారు. తెలంగాణకు తామే తినడం, బట్టకట్టడం నేర్పామన్నారు. తెలంగాణోడికి పాలన చేతకాదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే చీకటేనన్నారు. కానీ తెలంగాణ గెలిచి, నిలిచింది. ఈ రోజు దేశం నడిబొడ్డున శిఖరంలా సగర్వంగా, సమున్నతంగా నిలబడింది. ఇప్పుడు 'గుజరాతీ ప్రధాని' వంతు! వికాసాన్ని ప్రసాదిస్తానంటూ అహంకారపూరిత వ్యాఖ్యలు. తెలంగాణ ఆత్మగౌరవంపై చవకబారు వ్యాఖ్యలు.*

ఒక్కటి గుర్తుపెట్టుకోండి. ఇది తెలంగాణ. కూలదోయాలనుకున్నప్పుడల్లా లేచి నిలబడిన నేల. అణచివేతదారులను తరిమిన గడ్డ. ఆత్మగౌరవ పతాకాన్ని గుండెల్లో మోస్తున్న నేల. మాట అంటే పడని నేల. మోసం అంటే విరుచుకుపడే నేల. మాయ చేయ ప్రయత్నిస్తే తరిమివేసే నేల.

**ఇది సత్యం! ఇదే తథ్యం!**



**తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు**



## ఇందూరులో మోదీ ప్రసంగంపై అభ్యంతరాలు

### తెలంగాణకు ఒక్క పథకం లేదు.. హామీ లేదు

### రహస్యాల పేరు చెప్పి అబద్ధాల ప్రచారం

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): ప్రధాని నరేంద్రమోదీ నిజామాబాద్ సభలో మాట్లాడిన తీరుపై తెలంగాణ ప్రజలు, మేధావులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్రానికి కేంద్రం చేసిందేమీ లేకపోవటంతో చెప్పుకోవటానికి ఏమీ లేక, రాష్ట్రప్రభుత్వంపై, సీఎం కేసీఆర్‌పై వ్యక్తిగత విమర్శలకు దిగారని మండిపడుతున్నారు. మోదీ ప్రధాని పదవికి తగని రీతిలో మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తన 9 ఏండ్ల పాలనలో తెలంగాణకు మోదీ ఇచ్చింది లేదు.. తెచ్చింది లేదు.. తరుచూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును విమర్శించటం తప్ప ఏనాడూ ప్రశంసించింది కూడా లేదు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ఏం చెప్పుకోవాలో తెలియక సీఎం కేసీఆర్‌పై లాజిక్ లేని విమర్శలకు దిగుతున్నారని తెలంగాణవాదులు విమర్శిస్తున్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా మోదీ ప్రచారానికి › 4వ పేజీలో



## ప్రధానివన్నీ అబద్ధాలే

**ఆయన హుందాగా మాట్లాడాల్సింది**

**ఎన్డీయేలో చేరాల్సిన అవసరం బీఆర్‌ఎస్‌కు లేదు**

**ఈసారీ బీజేపీకి డిపాజిట్లు గల్లంతు**

**మోదీ వ్యాఖ్యలపై కేటీఆర్ ధ్వజం**

హైదరాబాద్, అక్టోబర్ 3 (నమస్తే తెలంగాణ): ప్రధానివన్నీ అబద్ధాలేనని, నోరు తెరిస్తే అబద్ధాలు వల్లెవేయడం ఆయనకు అలవాటుగా మారిందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రధానమంత్రి స్థాయిలో ఉన్నవారు తనస్థాయిని తగ్గించుకొని మాట్లాడటం తగదని అన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరేందుకు › 2వ పేజీలో

## సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిది

- దక్షిణ మధ్య రైల్వే అధికారుల అత్యుత్సాహం
- సిద్దిపేట రైలు ప్రారంభోత్సవంలో రాజకీయం
- ఫ్లెక్సీలో కనిపించని సీఎం, హరీశ్, ఎంపీ ఫొటోలు
- ప్రజలు, బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణుల ఆగ్రహం
- రైల్వే స్టేషన్‌లో పోటాపోటీ నినాదాలు
- జెండా ఊపి రైలును ప్రారంభించిన హరీశ్
- బీజేపీ రైల్వే లైన్ సాధించాననడం సిగ్గుచేటు
- తెలంగాణ ప్రభుత్వం రూ.640 కోట్లు భరిస్తే.. ప్రారంభోత్సవంలో కనీసం సీఎం ఫొటో లేదు
- కేసీఆర్ ప్రత్యేక చొరవతోనే ఈ రైలు సాధ్యమైంది
- భూసేకరణ రాష్ట్రమే చేసి ఇచ్చింది: హరీశ్‌రావు

› 4



మంగళవారం సిద్దిపేట రైలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ఫొటోలు పెట్టనందుకు రైల్వే అధికారులపై, బీజేపీ నేతలపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## 10 రోజుల్లో 2,500 డౌన్

- దిగొస్తున్న బంగారం ధరలు
- రూ.58 వేల దిగువకు చేరిక
- మరో రూ.660 తగ్గిన తులం
- 2వేలు తగ్గిన కిలో వెండి › 14

## పదోన్నతుల్లేకుండా టీచర్ల బదిలీలు

- 2 జోన్లలో ట్రాన్స్‌ఫర్స్ › 7
- విద్యాశాఖ షెడ్యూల్ విడుదల

## బ్రిటన్‌లో హైదరాబాదీ హత్య › 11

గొడవను ఆపే ప్రయత్నంలో కత్తిపోట్లకు గురైన వృద్ధుడు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 64 per dozen | 126 | 215 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 148 | 244 |

Conditions Apply

Issued in the interest of consumers




అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్‌కు వచ్చిన ఎన్నికల కమిషన్ ప్రత్యేక బృందం

## నోళ్లకు కళ్లెం వేయండి

### ఎవరికివారు ఇష్టం వచ్చినట్టు దూషణలకు దిగుతున్నారు

- ఎన్నికల జాబితాలో కారును పోలిన గుర్తుల్ని తొలగించండి
- జాతీయ, ప్రాంతీయ పార్టీలకు ప్రత్యేక ఈవీఎంలు పెట్టాలి
- ఎన్నికల్లో అభ్యర్థి ఖర్చును మరో రూ.20లక్షలు పెంచండి
- ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేందుకు సహకరిస్తాం
- సీఈసీతో రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్



హైదరాబాద్, అక్టోబరు 3 (నమస్తే తెలంగాణ): ఎన్నికల సమయంలో కొందరు నేతలు అసభ్యకరమైన భాషలో దూషణలకు పాల్పడుతున్నారని, ఇటువంటి వారిని అదుపు చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల సంఘానికి సూచించింది. కారును పోలిన గుర్తులను ఫ్రీ సింబల్స్ జాబితా నుంచి తొలగించాలని విజ్ఞప్తిచేసింది. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా జరిగేందుకు తమ పార్టీ సంపూర్ణ సహకారాన్ని అందిస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఎన్నికల సంఘం అధికారులతో చెప్పారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ నేతృత్వంలో ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్‌గోయల్, ఇతర › 7వ పేజీలో

**నేడు కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సీఈసీ భేటీ** › 7

## సుప్రీంకోర్టులో రేవంత్‌కు చుక్కెదురు

- ఓటుకు నోటు కేసుపై 2 పిటిషన్లు డిస్మిస్
- హైకోర్టులోనే తేల్చుకోండి: ధర్మాసనం
- ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిటిషన్‌పై డిసెంబర్ 4న విచారణ

› 5

## కాంగ్రెస్‌లో రెండు టికెట్ల పంచాయితీ


- మైనంపల్లికి రెండు టికెట్ల హామీపై ఫైర్
- తమకూ ఇవ్వాలని నేతల డిమాండ్
- ఇప్పటికే 4 కుటుంబాలకు ఖరారు!

› 5

## ఆగని మహా మృత్యుఘోష

- ఔరంగాబాద్ ప్రభుత్వ దవాఖానలో మరో 18 మంది రోగులు మృతి
- మృతుల్లో ఇద్దరు నవజాత శిశువులు
- నాందేడ్‌లో మరో ఏడుగురి మరణం
- రెండుచోట్లా 48 గంటల్లో 49 మంది..
- పేద ప్రజల ప్రాణాలకు విలువే లేదా?
- షిండే సర్కారుపై విపక్షాల ఆగ్రహం

› 11



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా గజ్వేల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తీర్మాన పత్రాన్ని మంగళవారం మంత్రి హరీశ్‌రావుకు అందజేస్తున్న మహిళలు

## గజ్వేల్ ముక్తకంఠం

### కేసీఆర్ అభ్యర్థిత్వానికి వైశ్యుల ఏకగ్రీవ మద్దతు

### మంత్రి హరీశ్‌రావుకు తీర్మానం అందజేత

### ఎక్కడికక్కడ తీర్మానాలు చేస్తున్న కుల సంఘాలు

*కామారెడ్డి, సిద్దిపేట్ల మెజార్టీల కన్నా ఒక్క ఓటైనా గజ్వేల్‌లో కేసీఆర్‌కు ఎక్కువ వచ్చేలా చూడండి. అప్పుడు గజ్వేల్‌లోనే ఉండాలని సీఎం కేసీఆర్‌ను ఒప్పించే పూచీ తీసుకుంటా.*

*- మంత్రి హరీశ్‌రావు*

- కామారెడ్డి, సిద్దిపేట కన్నా గజ్వేల్‌లో ఒక్క ఓటైనా కేసీఆర్‌కు ఎక్కువ పడాలె
- అప్పుడు సీఎం కేసీఆర్‌ను గజ్వేల్‌లోనే ఉండాలని ఒప్పించే బాధ్యత తీసుకుంటా
- గజ్వేల్ ప్రజలకు హరీశ్‌రావు సందేశం
- రాష్ట్రవ్యాప్తంగా జోరుగా తీర్మానాలు

గజ్వేల్/నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 3: గజ్వేల్ నియోజకవర్గంలో సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు వెల్లువెత్తుతున్నాయి. మూడోసారి ముఖ్యమంత్రిగా చూసేందుకు ఊరూరా కుల సంఘాలు కేసీఆర్‌కు జై కొడుతున్నాయి. మంగళవారం కేసీఆర్‌కు మద్దతుగా గజ్వేల్‌కు చెందిన ఆర్యవైశ్య సంఘం, గజ్వేల్ మండల పద్మశాలి సంఘం, గజ్వేల్ మండల కుమ్మర సంఘం, గజ్వేల్ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. తీర్మాన పత్రాలను గజ్వేల్ పర్యటనలో ఉన్న ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ › 5వ పేజీలో